# బాలమిత్ర

- వాసంతి మాఘుపు.

## ఒకటి ఒకటి ఒకటి!

ఒకటి ఒకటి ఒకటి -
మానవులంతా ఒకటి
రెండు రెండు రెండు -
వేకువ జామునే లెండు
మూడు మూడు మూడు -
మూడుని స్నేహం వీడు
నాలుగు నాలుగు నాలుగు -
జ్ఞానదీపమే వెలుగు
ఐదు ఐదు ఐదు -
చాడీలు చెప్పగ రాదు
ఆరు ఆరు ఆరు -
కూడదు అన్నివేళలా జోరు
ఏడు ఏడు ఏడు -
అందరిలో దైవాన్ని చూడు
ఎనిమిది ఎనిమిది ఎనిమిది -
అహింసా సిద్ధాంతం మనది
తొమ్మిది తొమ్మిది తొమ్మిది -
కమ్మని మనసు అమ్మది
పది పది పది -
సేవాభావమే మనకు పరమావధి.

### తెలుసుకుందాం!

పన్నగశయనుడు అంటే విష్ణుమూర్తి.
పన్నగభూషణుడు అంటే శివుడు.
పన్నగము అంటే పాము.
పన్నాగము అంటే కుట్ర.

## Can you find the word?

1. This word a 7 character word which means “a material produced by chemical process, which is used to make many objects. Can be moulded into a shape when heated. Recycling is recommended.”
2. Ignoring first character and last two characters, means “opposite of **First**.”
3. First, Third, Fourth and Fifth form a word which means “Neither present nor future”.
4. Fourth, Third, Second and Fifth form a word, which means “a white substance used while cooking, Sodium Chloride (NaCl)”.
5. Seventh, Second, Third, First and Fourth form a word, which means “a sound made by two hands while applauding some one”.

**What is it?**

## Tricky questions – Smart Answers


Q. What is 10 + T?
A. **Ten**t.

Q. An animal having its gender in its name ?
A. **She**ep.

Q. What do you call a man having tail?
A. Hanu**man**.
(Some more in next issue)

Sanghamitra Sanghamitra Sanghamitra

## Cross Word for kids



**Across :**

1. Hero of Ramayana, husband of Sita. (4)
4. The pair of Saucer. (3)
7. Lack of hemoglobin in blood causes this; Third letter (a vowel) is missing. (6)
9. Girl friend of 'Donald' duck. (5)
11. Adjective in 'Wild Cat', jumbled up. (4)
12. Odd positioned characters in 'Nikil'. (3)
14. Abbreviation of 'Object Oriented'? (2)
15. A sesame street character. (4)
17. Very uncommon. (4)
19. Abbreviation for 'Casual Leave'.(2)
21. Which number do you find in 'Fasten'. (3)
22. Not head of a coin, but ----. Jumbled. (4)
24. A word similar to subtract, starts with 'D' (6)

**Down :**

1. Marconi invented this. (5)
2. Send by post. (4)
3. Puzzle is for solution, question is for ------. (6)
4. Short form of 'Chief Minister'. (2)
5. Abbreviation of 'User Interface'. (2)
6. Container to carry, bucket. Jack and Jill went up the hill to fetch a ---- of water.(4)
8. Second half of 'THEY'. (2)
10. Love deeply, worship as divine. (5)
12. Two letter abbreviation of 'Minnesota', from bottom to top. (2)
13. An instrument used to check time; Characters jumbled. (5)
16. A heavy metal; usually graphite in pencils are referred as. (4)
18. A conjunction , used to join two words, phrases or sentences. (3)
20. What is common between 'Light' and 'Lit'. (3)
21. An abbreviation of indoor ball game. (2)
23. End of 'circuit' and middle of 'gum'. (2)

**Send your answers (Crossword and 'Can you find the word?') to the below address or e-mail on or before June *15*.**

**e-mail : susri@sanghamitra.org**
**Mailing Address: Editor, Sanghamitra, 12450 Lyric Ct. Saint Louis, MO 63146.**

## Can you answer?

1. An animal hiding in the 'Capital of Russia'. (3)
2. A measuring unit in 'PINCH'? (4)

1. Mos cow 2. Inch

## కొంగ-చేపల కథ

అనగనగా ఒక ఊరు ఉంది. ఆ ఊరి చివరలో ఒక చెరువు ఉంది. ఆ చెరువులో బోలెడు చేపలు ఉన్నాయి. వాటితో పాటు ఒక ఎండ్రకాయ కూడా ఆ చెరువులో నివాసం ఏర్పరచుకొంది. ఒకసారి ఆ చెరువు దగ్గరికి ఒక కొంగ వచ్చింది. దానిని చూసి చేపలు అతి జాగ్రత్తగా గడపసాగాయి. అయితే ఆ కొంగ ఏ మాత్రమూ ఆ చేపల జోలికి పోకుండా, ఒంటి కాలిపై నిల్చుని, కళ్ళు మూసుకొని, ఋషిపుంగవుడిలాగ, కదలక మెదలక అలాగే గడపడం చూసిన చేపలు మెల్లమెల్లగా ఆ కొంగ చుట్టూ చేరి నిర్భయముగా తిరగడం ప్రారంభించాయి. ఒకరోజు "నీ చుట్టూ ఇలా తిరుగుతున్నా, మమ్మల్ని నీవేమీ చెయ్యడం లేదు. పైగా ఇలా ఓ సాధుపుంగవుడిలాగ జీవించడానికి కారణము ఏమిటి?" అని ఆ కొంగకు వాటి సందేహమును కూడా తెలిపాయి. ఆ కొంగ కొంతసేపు మౌనము పాటించి, మెల్లగా చెప్పనారంభించింది. "మిత్రులారా! నేను ఇదివరకు అన్ని కొంగలలాగే చేపలను తిని పొట్టపోసుకొనేదానిని. ఓ సన్యాసి యాత్రకై పోతూ తారసపడి, మాంసాహార భక్షణగావిస్తూ ఇలా ఎంతకాలం జీవిస్తావు? ఇకనైనా మంచి పనులు చేసి, శాఖాహారమును భుజిస్తూ ఈ జన్మలో కాస్త పుణ్యం కూడా గట్టుకుంటే నీకు మేలు జరుగుతుందని చెప్తూ నాకొక మంత్రమునుపదేశించాడు. ఆ మహానుభావుని ఆదేశాన్ని శిరసావహిస్తూ ఇలా ఈ తటాకములో నా శేషజీవితమును గడపవలెనని నిర్ణయించుకున్నాను. నా కారణముగా మీకేమియు ఇబ్బంది కలుగలేదుగదా!" అని కొంగ పలుకగా, చేపలు అచ్చెరువునొంది "మీ వంటి పుణ్యాత్ములు ఈ చెరువులో ఉండడం మా వంటి వారికి వరమే కదా! మీకు ఏ విధమైన కష్టము కలుగకుండా నడచుకొంటాము. మీకేమైనా అవసరమైనచో మమ్ము నిస్సంకోచముగా అడగవచ్చని" తెలియజేస్తూ చేపలు ఆ బకమును భక్తి శ్రద్ధలతో కొలువనారంభించాయి.

కొన్నాళ్ళకు ఆ కొంగ విచారముగా ఉండడము చూసి, చేపలు కొంగ విచారమునకు కారణమేమిటని ప్రశ్నించగా, కొంగ బొటబొటా కన్నీరు కార్చుతూ "నిన్నటిరోజు జాలరులు కొందరు ఈ దిశగా పోతూ, ఆ చెరువులో నీటి మట్టము కొన్ని నెలలలో తగ్గునని, తదుపరి వలవైచిన చేపలు మిక్కిలిగా లభించునని చెప్పుకొనుట వినియున్నాను. ఆ నిమిషము నుండి మిమ్ములను కాపాడే తరుణోపాయమునకై ఆలోచించుచున్నాను." అని వక్కానింప, చేపలునూ అది నిక్కమని నమ్మి "మాకు ఈ చెరువే ప్రపంచం. ఈ చుట్టుప్రక్కల వేరే ఏమైనా చెరువులు ఉన్నవా? మాకు మీరే సహాయము చేసి పుణ్యము కట్టుకొనుడు" అని విన్నవించుకొనగా, ఆ బకమునూ కొలది సేపు యోచన చేసి, "మిత్రులారా! మీ క్షేమము కన్నా నాకు పెన్నిధి ఏమున్నది. నాకు తెలిసినంతలో ఇక్కడికి కొన్ని మైళ్ళ దూరములోనొక సరస్సు కలదు. అక్కడ ప్రదేశము చక్కని తరువులతో, రంగురంగుల పూల మొక్కలతో, సంవత్సరమంతా పారే కాలువలతో ఎంతో ఆహ్లాదాన్ని కలిగించేటట్లు ఉంటుంది. కాని మీరు అక్కడికి ఎలా చేరగలరు? అన్నదే నాకు అంతుబట్టుటలేదు." అని సమాధానము ఇచ్చెను. చేపలు కొంతసేపు ఆలోచించి, "మీరు శ్రమ అనుకోకపోతే మాకొక సహాయం చెయ్యగలరా?" అని ప్రశ్నించగా -

కొంగ "నాకు సాధ్యమైనంతవరకు ఏది చెయ్యడానికైనా నేను సిద్ధమే!" అని చెప్పెను. అప్పుడు ఆ చేపలు "మమ్ము మీ ముక్కున కరచుకొని ఆ సరస్సునకు చేరవేయగలరా?" అని ప్రశ్నించెను. కొంగ "సరే" అని, ఆ చేపలను రోజుకు కొన్ని చొప్పున అచ్చటినుండి తీసికొని పోసాగెను. చివరకు ఆ చెరువులోని చేపలు అన్నీ అయిపోగా, ఆ చెరువులో నున్న ఎండ్రకాయ "తనను కూడా చేపలను చేర్చిన సరస్సుకు చేర్చమని" కొంగను అర్థించెను. కొంగ "సరే" అని ఎండ్రిని నోట కరుచుకొని పోవుటకు సిద్ధపడగా, ఆ పీత తనను నోటితో పట్టుకొనిన కొంగకు కష్టమని, తనే కొంగ మెడను పట్టుకొందునని చెప్పి, అటులనే చేసెను. కొంతదూరము ప్రయాణం చేసిన తరువాత, అక్కడ అన్ని కొండలు, గుట్టల మయముగా ఉండుట గమనించిన పీతకు కొంగపై అనుమానము కలిగెను. కొద్దిసేపటికి కొంగ క్రిందకు దిగుటకు సిద్ధముకాగ, క్రింద చేపల అస్థిపంజరముల గుట్టను గమనించిన ఎండ్రకాయ "ఈ బకము చేపలనన్నిటిని తెలివిగా భక్షించినదని" గ్రహించి, తన వాడి డెక్కలతో ఆ కొంగమెడను కొఱికి, తాను తప్పించుకొనెను.

**నీతి**: వేషభాషలనుబట్టి ఒక వ్యక్తిని అంచనా వేయలేము. కావున ఎదుటివారిని, వారి మాటలను గుడ్డిగా నమ్మి, నిజానిజాలు తెలుసుకోకపోయినట్లయితే మోసపోయెదము.

## అచ్చుతప్పు

అచ్చుతప్పులు ఒక్కొక్కసారి చాలా హాస్యాన్ని, ప్రమాదాల్ని కూడా కలిగిస్తాయి. క్రింది ఉదాహరణలు చూడండి.

"వర్షములో ఎక్కువగా తడిసిన జలుబు చేయును. జలుబు చేసినప్పుడు ముక్కు వూడిపోవును." అని బిగ్గరగా చదువుతున్నాడు రఘు. అది విన్న రఘు అన్న పుస్తకమును పరిశీలిస్తే, 'పూడిపోవును' కి బదులు 'వూడిపోవును' అని ఉంది. తరువాత నవ్వడం అక్కడున్న వాళ్ళ వంతు అయింది.

ఓ అధికారి క్రింది ఉద్యోగికి మరణశిక్ష విధించెను. చివరి నిమిషములో అతను నిర్దోషి అని తెలిసి, మరణశిక్షను ఆపుచేయుటకు "Kill him, not leave him." అని వర్తమానము పంపెను. కామా గుర్తును not తరువాత ఉంచడానికి బదులు, ముందు ఉంచడం వలన అతనికి ఉరిశిక్ష అమలు పరచబడినది.

### నీతి పద్యము

ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెప మెన్నక సేయువాడు నేర్పరి సుమతీ!

**అర్థములు** :

వివరింపంగా = ఆలోచించగా
నెపము = తప్పు
ఎన్నక = ఎంచకుండా
నేర్పరి = విజ్ఞుడు, తెలివైనవాడు.

**తాత్పర్యము**: మేలు చేసినవారికి తిరిగి మేలు చేయడములో గొప్ప ఏముంది? కీడు చేసిన వారికి కూడా కారణములు చెప్పకుండా మేలు చేయగలగడం గొప్పవిషయము.